ఎస్‌వి వైద్య కళాశాలలో ప్రపంచ మెదడు దినోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రుయా ఆసుపత్రి జీరియా ట్రిక్ వార్డ్ లో రోగులకు ప్రపంచ మెదడు దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ మన మెదడును ఎల్లవేళలా చాలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వయోవద్ధుల వార్డులో నరాల వ్యాధిగ్రస్తులు , మూర్ఛతో బాధపడుతున్న రోగులకు వారి అటెండెంట్లకు, వైద్య విద్యార్థులకు, నర్సింగ్ పారామెడికల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యూరాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.రాజేశ్వరి, రుయా ఆస్పత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్), డాక్టర్ వసుంధర దేవి, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ పాల్గొన్నారు.

పైసల్లేని పంచాయతీలు

- పంచాయతీ ఖజానా ఖాళీ
- అప్పుల తిప్పలు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సర్పంచ్‌గా గెలిపిస్తే.. సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా చేస్తామంటూ గొప్పలు చెప్పుకొని గెలిచిన సర్పంచులు ఖజానాలో పైసా లేక నాలుగేళ్లుగా ఒక్కపని చేయలేక తాము నెగ్గిన పంచాయతీలోనే ముఖం చాటేస్తున్నారు. ప్రభుత్వాల నుండి పైసా రాకపోగా చెక్‌పవర్ కూడా లేకుండా చేశారంటూ ఓ వైపు సర్పంచులు నెత్తినోరు కొట్టుకుంటున్నారు. మరో వైపు గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందిపడుతున్న జనం సర్పంచుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేద్దామన్నా పైసా లేకపోవడంతో అసలు సర్పంచులుగా ఎందుకు అయ్యాము రా.. అంటూ తలల పట్టుకుంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నిధులు ఇవ్వకుంటే ఏం కేంద్రం నిధులు వస్తాయనుకుంటే 2018 నుంచి 2022 వరకు కేంద్ర ప్రభుత్వం 14,15 ఆర్థిక సంఘం నిధులు రూ.8,660 కోట్లు సర్పంచుల ఖాతాల్లో జమచేయకుండా దారి మళ్లించి వాడేసుకుంది. చిత్తూరు జిల్లాకే ఎంత లేదన్నా రూ.300కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వాడేస్తుంది. స్థానికంగా వివిధ రూపాలోల వచ్చే పన్నులను వాడుకోలేని పరిస్థితి. పారిశుధ్య కార్మికుల జీతాలు నెలల తరబడీ పెండింగ్‌లో ఉన్నాయి. స్వచ్ఛ భారత్ కార్మికులను 8 నెలలుగా జీతాలు లేవు. జిల్లాలోని అనేక పంచాయతీల్లో బ్లీచింగ్ కొనే పరిస్థితి కూడా లేదని కొందరు సర్పంచులు వాపోతున్నారు.

గ్రామపంచాయతీల్లో కాల్వల్లో మురుగు తీయాలన్నా పారిశుధ్యం లోపించిన ప్రాంతాల్లో బ్లీగిచంగ్ చల్లాలన్నా. చెత్తను శుభ్రం చేయాలన్నా, దోమల వృద్ధి అరికట్టాలంటే గ్రామ పంచాయతీల వద్ద నిధులు ఉండాలి. నిధులు లేకపోవడంతో ఏ పని చేసేందుకు సర్పంచులు ముందుకు రావడం లేదు. కొందరు సర్పంచులు తమ సొంతనిధులు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, నాడు- నేడు పనులు చేసినా నెలల తరబడీ బిల్లులు అందే పరిస్థితి లేదు. వర్షా కాలంలో ప్రజలు అంటువ్యాధుల భారిన పడుకుండా గ్రామపంచాయతీలు తమ పరిధిలో చేపట్టాల్సిన పారిశుధ్య కార్యక్రమాలు సైతం నిధుల లేమితో చేయలేకపోతున్నారు. మరోవైపు స్వచ్ఛభారత్ కార్మికులకు నెలల తరబడీ జీతాలు పెండింగ్ పెట్టడంతో గ్రామాల్లో చెత్తను సంపద తయారీ కేంద్రాలు తరలించడం ఇబ్బందిగా మారుతోంది.

గ్రామీణాభివృద్ధి పట్టించుకోవడం లేదు..

జగన్ ప్రభుత్వంకు గ్రామీణాభివృద్ధి పట్టడం లేదు.. ఎంత సేపు బట్టన్ నొక్కే పని తప్ప ప్రజలు ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వనిధులు కాజేశారంటూ ఆందోళనలు చేసినా ఫలితం లేదు. ఈనెల 17వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో పంచాయతీల నిధులు కాజేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాము. పంచాయతీల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో ప్రజలు ఎందుకు మిమ్మల్ని ఎన్నుకున్నామని ప్రశ్నిస్తున్నారు. కొన్ని పంచాయతీల్లో అత్యవసర పనులు అప్పు చేసి సర్పంచులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇవ్వకపోగా కేంద్రప్రభుత్వ నిధులు కూడా సర్పంచుల ఖాతాల్లో జమ కాలేదు.

- కోకా ప్రకాష్ నాయుడు, ఏపీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు

మణిపూర్ హత్యాకాండ మోడీ పాపమే

- శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్
- జిల్లా వ్యాప్తంగా నిరసనల హోరు

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి, యంత్రాంగం

మణిపూర్ రాష్ట్రంలో మైనార్టీలపై జరుగుతున్న హింస, హత్యాకాండ పాపం దేశ ప్రధాని మోడీదేనని శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు తేల్చి చెప్పారు. మతం ముసుగులో కొందరు హిందూత్వ వాదులు మైనార్టీ మహిళలను చెరబడుతున్న తీరు భరత జాతికే కళంకమని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మణిపూర్ అల్లర్లపై మీడియా సమావేశం నిర్వహించి తీవ్రంగా ఖండించారు. ఆ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సుందర రాజు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడిచిపోతున్నా మైనార్టీలకు ఇంకా స్వాతంత్రం రాలేదన్నారు. క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ మహిళలు ఇంకా స్వేచ్ఛగా వీధుల్లోకి వచ్చి తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా మణిపూర్ లో మైనార్టీ మహిళలపై హింసాత్మాక ఘటనలే ఇందుకు తార్కాణమన్నారు. ఇదేనా మహాత్ముడు గాంధీ కోరుకున్న స్వాతంత్రమని ప్రశ్నించారు. మణిపూర్ లో కుకీలు, మైతేయి తెగల మధ్య అల్లర్లు చెలరేగి రెండు నెలలు దాటి పోతున్నా, ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నా, మైనార్టీ మహిళలను చెరచబడుతున్నా మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల్లో అబద్ధపు హామీలిచ్చి బీజేపీ ప్రభుత్వం ఆ రెండు తెగల మధ్య హింసను సష్టించి బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. ఆ క్రమంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి సుమారు 150కి పైగా చర్చిలను కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ అల్లర్లకు సత్వరమే అడ్డుకట్ట వేయాలని సాక్షాత్తు సుప్రీం కోర్టే చెబుతున్నా కేంద్రం ఎందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. చివరకు ఇంటర్నెట్ సేవలు బంద్ చేసి, మీడియా కళ్ళు గప్పి కేంద్రం ఈ హత్యాకాండను ప్రేరేపిస్తోందని ఆరోపించారు. లౌకిక రాజ్యాంగ చెప్పుకుంటున్న భారత దేశంలో మైనార్టీలపై ఈ తరహా దాడులు చేయించడం అప్రజాస్వామికమన్నారు. ఇకనైనా కేంద్రం స్పందించి మణిపూర్ అల్లర్లకు అడ్డుకట్ట వేసి మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జీవమణి, ఆంబ్రోస్, రవి డానియల్, రఘు రాఫాయెల్, లాంజరస్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజనుల స్త్రీలపై దాడులను అరికట్టాలి

పాకాలలో.. దళిత బహుజనుల స్త్రీలపై జరిగే దాడులను అరికట్టాలని అంబేద్కర్ భవన అధ్యక్షుడు ఆనందయ్య అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో శనివారం క్యాండిల్ ర్యాలీ చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభు, బాబ్జి, ఆది కేశవులు, శ్రీనివాసులు, జయభాల, రామకష్ణయ్య, గణేష్, రెడ్డప్ప, ప్రభాకర్, జ్యోతి, విజయమోహన్‌రెడ్డి, రామ్మూర్తి, శివ పాల్గొన్నారు.

రేణిగుంటలో... గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి హింసకు పాల్పడుతూ ఇద్దరు మహిళలను రోడ్డుపై నగ్నంగా ఊరేగించి సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన నిందితులను చట్ట ప్రకారం ఉరి తీయాలని సిపిఎం, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్, ఐద్వా నాయకురాలు సత్యశ్రీ మాట్లాడుతూ బిజెపికి చెందిన ఆర్ఎస్ఎస్, హిందుత్వ శక్తులు కలిసి రిజర్వేషన్ పేరుతో గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి ఆనందిస్తున్నాయన్నారు. మహిళలపై జరిగే అత్యాచారాలను పెద్ద విషయం చేయడం ఏంటని మణిపూర్ ముఖ్యమంత్రి మాట్లాడటం దుర్మార్గమన్నారు. సిఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్‌బాషా, రాజశేఖర్, నరసింహారెడ్డి, వెంకటరమణ, ఈశ్వరమ్మ, సుజాత, ధరణి, పోలమ్మ పాల్గొన్నారు.

గూడూరు టౌన్: మణిపూర్ రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడంలో కేంద్రప్రభుత్వం వైఫల్యం చెందిందని కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పంటా శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. శనివారం గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు.

చికిత్స పొందుతున్న రైతును పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

రైతుకు న్యాయం చేయాలి

ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పెనుమూరు మండలం కలికిరిపల్లి పంచాయతీకి చెందిన సుబ్రహ్మణ్యం అనే రైతుపై శుక్రవారం దాడి చేసి గాయపరిచిన మురళి, లోకేష్, మార్కొండయ్యలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. శనివారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు సుబ్రహ్మణ్యంను సిపిఎం నాయకులు సురేంద్రన్, బాలు, దాము పరామర్శించారు. ఈ సందర్భంగా వాడ గంగరాజు మాట్లాడుతూ రైతు సుబ్రహ్మణ్యం తండ్రి భాగమైన భూమిపై అన్ని రకాల హక్కులతో కలిగి ఉన్నారని తెలిపారు. అయితే కొందరు అక్రమంగా ఆ భూమిలో ఇళ్లు కడుతున్నారని దీంతో సుబ్రహ్మణ్యం న్యాయపోరాటం చేస్తుండగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందని, కోర్టులో కేసు నడుస్తోందని తెలిపారు. అప్పటివరకు ఎవరూ ప్రవేశించకూడదని కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ వారు అధికారపార్టీ, రెవెన్యూ అధికారుల అండతో భూమిని కబ్జా చేసేందుకు దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యపై సోమవారం నుంచి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టడంతో బుధవారం అధికారులు, పోలీసుల సమక్షంలో ఇరువర్గాలను పిలిపించి కోర్టులో కేసు పరిష్కారం అయ్యే వరకు ఆభూమిలో ఎవరూ ప్రవేశించకూడదని తెలిపారని అయినప్పటికీ శుక్రవారం మురళి, లోకేష్, మార్కొండయ్య, రామకృష్ణలు కబ్జా చేసిన భూమిలో బోరు వేయడానికి ప్రయత్నించారని తెలిపారు. దీంతో రైతుఅడ్డుకోగా అతనిపై విచక్షణారహితంగా మారణాయుధాలతో రక్తం వచ్చేలా కొట్టి గాయపరిచారని, స్థానికులు రైతును ఆసుపత్రిలో చేర్పించారని తెలిపారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, పోలీసులు అధికారులు సదరు నిందితులపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సుబ్రమణ్యంకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకంటే అధికంగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందిపెడుతున్నారని శనివారం చిత్తూరులో జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా సమావేశంలో నాయకులు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ చిత్తూరు నగరంతో పాటు జిల్లాలో ప్రైవేటు కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, స్కూల్స్‌లో సరైన మౌలిక వసతులు లేకుండానే విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఐటీఐలలో, కాలేజీల్లోనూ మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం నూతన కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా బి.వినోద్ కుమార్, కో కన్వీనర్స్‌గా బాలసుబ్రమణ్యం, దాములను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కన్వీనర్స్ మాట్లాడుతూ 24న జూనియర్ కాలేజీల సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని కాలేజీ విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంటర్ విద్యార్థులు మౌలికవసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని ,49 రోజులైనా నేటికి విద్యార్థులకు కనీసం పాఠ్యపుస్తకాలు కూడా అందించలేకపోవడం దారుణమన్నారు. పాఠ్యపుస్తకాలు లేకుండా చదువులు ఎలా ముందుకు సాగుతాయో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీచేయాలని, ఇంటర్ విద్యార్థులకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు గంగరాజు

కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ

పరీక్షను పకడ్బందీగా నిర్వహించండి: డిఆర్ఒ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 27న నిర్వహించే కంప్యూటర్ ప్రొపిషియెన్సీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో రాజశేఖర్ అన్నారు. శనివారం డిఆర్ఓ చాంబర్‌లో కలెక్టరేట్‌లోని పలు శాఖల అధికారులతో కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ పరీక్ష నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ రెవెన్యూ శాఖలోని జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ సహాయకుల పోస్టుల భర్తీకి గ్రూప్-4 మెయిన్స్‌లో ఎంపికైన అభ్యర్థులకు పరీక్ష శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మేనేజ్మెంట్ స్టడీస్ (సీతమ్స్ కాలేజి) మురుకంబట్టు చిత్తూరులో నిర్వహించబడుతుందని తెలిపారు. ఇందుకు సంబంధింత శాఖల అధికారులందరూ సమన్వయంతో పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డిఇఓ విజయేంద్రరావు, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, చిత్తూరు ఆర్డీఓ రేణుక ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సేవలకు 'స్విమ్స్‌లో' అన్యాయం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : రాయలసీమ జిల్లాలకు వైద్యానికి కేంద్రంగా ఉన్న స్విమ్స్ ఆస్పత్రిలో డైరెక్టర్ నిర్ణయాల వల్ల ఆరోగ్యశ్రీ సేవలకు అన్యాయం జరుగుతోందని రోగులు వాపోతున్నారు. డబ్బు చెల్లించాలని రోగులను ఆయా విభాగాల డాక్టర్లు, అధిపతులు ఇబ్బందిపెడుతుండటం గమనార్హం. స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌ను రోగులు సంప్రదించగా నిబంధనల మేరకే ఈ విధంగా చేస్తున్నామని చెప్పడం గమనార్హం. దీంతో ఆరోగ్యశ్రీ రోగులు శనివారం ఎమర్జెన్సీ వార్డు వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మద్దతు ప్రకటించారు. నాయకులు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవని చెప్పే టిటిడిలో బలవంతపు వసూళ్లు చేయడం దారుణమన్నారు. గతంలో డాక్టర్ వెంగమ్మ డైరెక్టర్‌గా ఉన్నపుడు ఇటువంటివి జ రగలేదని, కొత్తగా టిటిడి జేఈవో సదా భార్గవి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వసూళ్లు చేపట్టడం అన్యాయమన్నారు. ఆరోగ్యశ్రీని టిటిడి నిర్వీర్యం చేస్తూ పేద రోగులకు వైద్యాన్ని దూరం చేస్తోందన్నారు. ఈ ధర్నాలో రోగులు, బంధువులు నర్సింహులు, కొండయ్య, రెడ్డెప్ప, వెంకటరమణ, వెంకటయ్య పాల్గొన్నారు. మొదట్లో చేర్చుకునేటపుడు డబ్బు చెల్లించమని చెప్పలేదని, ఆరోగ్యశ్రీ అని చెప్పి తీరా చేర్చుకున్న తరువాత డబ్బు చెల్లించాలనడం ఇబ్బందిగా ఉందని రోగులు వాపోయారు.

శ్రీసిటీని సందర్శించిన

ఏపీ చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రజాశక్తి- సత్యవేడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత శుక్రవారం సాయంత్రం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆమెకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, తాజా పరిణామాలను వివరించారు. ఆమె ఎంతో ఆసక్తితో శ్రీసిటీలోని వివిధ అంశాలపై ఆరా తీశారు.టోరే ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. అనంతరం ఆమె శ్రీసిటీలోని పలు పరిశ్రమల సీఈఓ లతో సమావేశమై చర్చించారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

ఎస్‌వి వెటర్నరీ వర్సిటీ 12వ స్నాతకోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి): దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని, వ్యవసాయ రైతులకు అనుబంధంగా ఉండే పాడిపరిశ్రమ ఉత్పత్తులలో అధిక ఆదాయం పొందేలా రైతులకు సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రా గవర్నర్ నజీర్ అహ్మద్, కేరళ రాష్ట్ర వైస్‌ఛాన్సలర్ ఎంఆర్ శశీంద్రనాథ్ ఉద్ఘాటించారు. భవిష్యత్‌ను మార్చేశక్తి యువతలో ఉందని, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. శనివారం ఉదయం శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ ఆడిటోరియంలో 12వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ కులపతి హోదాలో పాల్గొన్నారు. కేరళ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.ఆర్ శశీంద్రనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాన్వొకేషన్ రిపోర్టును యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.పద్మనాభరెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిపరిశ్రమ దేశంలోని మహిళలకు దాదాపు 50శాతం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తోందన్నారు. భారతదేశం అత్యధిక పాల ఉత్పత్తిదారుగానూ, గుడ్ల ఉత్పత్తిలో మూడో స్థానంలో, మాంసం ఉత్పత్తిలో ఆరో స్థానంలో ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆవు ఆధారిత సహజ వ్యవసాయానికి మద్దతు ఇస్తోందన్నారు. దేవతలకు నైవేద్యాలు, భక్తులకు ప్రసాదాలు తయారు చేయడంతో సహా మొత్తం అవసరాల కోసం సేంద్రీయ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులను టిటిడి ప్రోత్సహిస్తోందన్నారు. శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వ విద్యాలయం 2023లో దేశంలోని వ్యవసాయ విశ్వ విద్యాలయాలలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 31వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ స్నాతకోత్సవంలో 222 బీ.వి.యస్సీ , 37 బి.టెక్ (డెయిరీ టెక్నాలజీ), 102 పి.జి, 5 పి.హెచ్.డి డిగ్రీలతో పాటు ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు 35 బంగారు పతకాలు, 2 రజిత పతకాలు, 1 క్యాష్ బహుమతి, అధ్యాపకులు అవార్డులను అందుకున్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రవి, రీసెర్చ్ డీన్ ఆచార్య సర్జన్ రెడ్డి, మాజీ డీన్లు ఆచార్య చంద్రశేఖర రావు, ఆచార్య సూర్యనారాయణ, ఆచార్య సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రాధాన్యతా భవనాలు వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రాధాన్యతా భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేయాలని డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామి అన్నారు. అన్ని శాఖల అధికారులు కలసికట్టుగా పనిచేసి గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌లో గూడూరు ఎంఎల్ఎ వరప్రసాద్, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జేసీ డికె బాలాజీలతోకలిసి గూడూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. గూడూరు వాసనసభ్యులు వరప్రసాద్ మాట్లాడుతూ జగన్న లేఔట్లను త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్‌కల్లా పూర్తవుతుందని గృహ నిర్మాణశాఖ పీడీ వివరించారు. భూమిలేని వారిని గుర్తించి అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. గూడూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 446 పనులు గుర్తించడం జరిగిందని అందులో 106 పనులు పూర్తి చేయడం జరిగిందని సిపిఓ తెలిపారు. పీహెచ్సి భవనాలు పూర్తయిన వాటిని శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. గూడూరు పట్టణం పరిధిలో ఉన్న చెరువును తుడా సహకారంతో అభివద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్ డి ఓ.కిరణ్ కుమార్, డిఎఫ్ఓ సతీష్ రెడ్డి, సిపిఓ ప్రేమ్ చంద్ర, గహ నిర్మాణ సంస్థ పిడి వెంకటేశ్వరరావు పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ శంకర్ నారాయణ పాల్గొన్నారు.

భూకబ్జాలకు హద్దే లేదా..?

ప్రజాదృష్టి

చిత్తూరు జిల్లాలో పేదల భూములకు అన్నిరకాల హక్కులు ఉన్నప్పటికీ అధికారపార్టీ అండతో దౌర్జన్యాలకు పాల్పడుతూ అడ్డుకున్న వారిపై భౌతికదాడులకు దిగుతున్నారు. గురువారం పెనుమూరులో జరిగిన సంఘటన చూస్తే జిల్లాలో భూకబ్జాలు ఏస్థాయిలో జరుగుతున్నాయో అర్థమవుతుంది. సుబ్రహ్మణ్యం అనే రైతుకు వారి తండ్రి ఆస్తిగా అన్ని రకాల హక్కులు కలిగిన రికార్డులు ఉన్నాయి. అయితే ఆస్థలంలో దౌర్జన్యంగా అధికార పార్టీ అండతో కొందరు కబ్జాదారులు ఇల్లు కడుతున్నారు. రైతు సోమవారం నుండి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన దీక్షకు దిగి న్యాయం చేసే వరకు అక్కడి నుంచి వెళ్లనని దీక్షచేయగా పోలీసులు రెవెన్యూ అధికారులు ఇరువర్గాలను కూర్చోబెట్టి కోర్టులో పరిష్కారం అయ్యేంతవరకు ఎవరు వెళ్ళవద్దని చెప్పారు. కానీ దాన్ని లెక్క చేయని కబ్జాదారులు గురువారం దౌర్జన్యంగా ఆ భూమిలో బోరు వేస్తుండగా సుబ్రహ్మణ్యం అడ్డుకుని ప్రశ్నించినందుకు అతనిపై మారణాయుధాలతో విచక్షణారహితంగా దౌర్జన్యం చేసి చంపేస్తామని బెదిరించారు. అతను ప్రస్తుతం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈఘటనపై సుబ్రమణ్యం పదేపదే స్థానిక రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకపోవడంతో ఆర్డీవో కోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో జాయింట్ కలెక్టర్ కోర్టును ఆశ్రయించాడు. అక్కడ కేసు నడుస్తుండగానే హైకోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకోవచ్చాడు. ఇన్ని వచ్చినా అధికారపార్టీ అండతో దౌర్జన్యంగా ఇల్లు కడుతూనే వున్నారు. వీరికి స్థానిక రెవెన్యూ అధికారులు సహకారం అందిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు నిత్యం పెనుమూరు మండలంలో జరుగుతూనే ఉన్నాయి. గతంలో తహశీల్దార్ అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి దొరికిన పరిస్థితి ఉంది. ఈవిధంగా ఒక పెనుమూరులోనే కాకుండా జీడి నెల్లూరు నియోజకవర్గంలో ప్రతి మండలంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. రెవెన్యూ అధికారులు న్యాయం చేయలేదని గతంలో పెనుమూరు తహశీల్దార్ కార్యాలయంలోనే రత్నం అనే రైతు చనిపోయిన పరిస్థితి తెలిసిందే. ఇలా ఎంతమంది రైతులు ప్రాణత్యాగం చేస్తే గానీ సమస్యలు పరిష్కారమవుతాయో లేదో అర్థం కాని పరిస్థితిలో రైతాంగం కొట్టుమిట్టాడుతున్నారు. ఈసర్వే పేరుతో భూములు సమగ్ర సర్వే చేసి ఎవరు ఆధీనంలో ఉన్న వారి భూములు వారికి హక్కులు కల్పిస్తామని ప్రభుత్వం సర్వేలు చేస్తున్నా అధికారులు వేలకువేలు వసూలు చేస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. పేదల భూముల సమస్యలపై పరిష్కారం కాక నానాఅవస్థలు పడుతున్నారు. జిల్లా అధికారులకు తెలియజేసిన పరిష్కారం కాని పరిస్థితి ఉంది. జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతి నియోజకవర్గంలోనూ భూసమస్యలపై సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ కబ్జాలు, దౌర్జన్యాలు మాత్రం ఏమాత్రం ఆగడం లేదు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ఇకనైనా అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని స్థానిక రెవెన్యూ యంత్రాంగం పేదల భూములకు హక్కు కల్పించి వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి.

- విజిఆర్

టీడీపీతో వాలంటరీ వ్యవస్థకు ముప్పులేదు

ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చీప్ ట్రిక్స్ తో పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి విమర్శించారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 28 నుంచి నియోజకవర్గంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మొదటగా వి.కోట మండలం గోనమాకుల పల్లె నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడం, టిడిపి మినీ మేనిఫెస్టో పై అవగాహన కల్పిస్తూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరినీ కలసి గతంలో చేపట్టిన పనులను వివరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. అభివృద్ధి చేతగాని సీఎం ప్రతిపక్షాలపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మీడియా సోదరులు అడిగిన ఓ ప్రశ్నకు

సమావేశంలో మాట్లాడుతున్న అమరనాథ రెడ్డి

ఆయన సమాధానం ఇచ్చారు. వాలంటరీల వ్యవస్థ పై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని, వ్యవస్థలను అడ్డం పెట్టుకొని జగన్మోహన్ రెడ్డి పబ్బం గడుపుకుంటున్నారన్నారు. వైసీపీలో అత్యుత్సాహం చూపే వారినే అందలమెక్కిస్తారన్నారు. శ్రీకాళహస్తిలో సిఐ అంజూయాదవ్ ఓ నేతపై చేయి చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం కావడం, ఆమెకు వైసీపీలో సీటు ఇవ్వనున్నారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. సరాయి విప్పి చూపించే వారికి, చెంపలు వాయించే వారికే ఆ పార్టీలో సీట్లు ఇచ్చేటట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో తెలుగు దేశం పార్టీ అధికారం చేపడితే వాలంటరీ వ్యవస్థకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఇదే అంశాన్ని ఇదివరకే జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబులు ప్రస్తావించారన్నారు. జగన్ మానసిక పరిస్థితి సరిగా లేకే ప్రతిపక్ష పార్టీలైన టిడిపి, జనసేన లపై విష ప్రచారానికి తెర లేపారన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు, నాయకులు ఆర్ వి బాలాజీ, కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, ఆర్ బి సి కుట్టి, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. శనివారం మండలంలోని పాలేరు సచివాలయం, మొగిలి వెంకటగిరి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు అందించేందుకు పార్టీలను చూడమని, అర్హత ఉంటే చాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందించేందుకు వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, సర్పంచులు దీప్తి, బాలాజీ, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, వాణిప్రియ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

విద్యార్థికి పుస్తకాలను పంపిణీ చేస్తున్న పాఠశాల సిబ్బంది

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాలను పాఠశాల సిబ్బంది శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెమిస్టర్ 2 విధానంలో గణితం, సైన్స్ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేసి తద్వారా వారికి నూతన విద్యా విధానంలో పాఠ్యాంశాలను బోధించి ఎప్పటికప్పుడు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీంతో విద్యార్థులలో పఠనా శక్తి, రాయడం సులభతరం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయ బందాలు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి

వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సర్వేలో పాల్గొన్న వెంకటరమణా రెడ్డి

ప్రజాశక్తి-పలమనేరు: బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు కషి చేయాలని జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. అందులో భాగంగా శనివారం రూరల్ మండలంలోని టీ వడ్డూరు గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ఎస్ఎ జిల్లా అకాడమిక్ ఆఫీసర్ అజయ్ కుమార్ రెడ్డితో కలిసి సచివాల సిబ్బంది, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు, సిఆర్‌పిలు, వాలంటీర్లతో కలిసి ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషన్ సర్వే నూరు శాతం పూర్తి చేయాలని, ప్రతి వాలంటీర్‌కు గ్రీన్ బెజ్ వచ్చే విధంగా సర్వే పూర్తి చేయాలన్నారు. సిఆర్‌పిలో ఉన్న డ్రాప్ అవుట్ పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. ఈ సర్వేలో ఎంఆర్‌సి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదుంలో గణిత అష్టావధానం

అష్టావధానంలో సమాధానాలు చెబుతున్న అరుణ్ శివప్రసాద్

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 8 మంది గణిత ఉపాధ్యాయులు అడిగిన పలు ప్రశ్నలు, సమస్యలపై అరుణ్ శివప్రసాద్ అష్టావధానం ద్వారా సమాధానాలను చెప్పారు. విద్యార్థులకు గణితంలో ఉన్న భయాన్ని పోగొట్టడానికి, ఆసక్తి పెంపొందించడానికి గణిత అష్టావధానాన్ని నిర్వహించడం జరిగిందని, వేద గణితం ద్వారా గణితంలోని సమస్యలకు సులువుగా సమాధానాలను కనుగొనటం, మెలకువలను తెలుసుకోవడం ఎలా అని ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో అష్టావధానం ప్రదర్శించి ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ కుమార్ రెడ్డి, పలు పాఠశాలల నుండి వచ్చిన గణిత ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభకు తరలిన చౌక దుకాణ డీలర్లు

సదుం మండలం నుండి బయలుదేరి వెళుతున్న చౌక దుకాణ డీలర్లు

ప్రజాశక్తి-సోమల: ఆదివారం విజయవాడ సింగ్ నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర చౌక దుకాణ డీలర్ల మహాసభకు సదుం మండలం నుండి చౌక దుకాణ డీలర్లు శనివారం బయలుదేరి వెళ్లారు. చౌక దుకాణ డీలర్ల సమస్యలపై మహాసభలో ప్రధాన చర్చనీయాంశంగా ఉంటుందని, సమస్యలపై రాష్ట్ర నాయకత్వం నివేదిక ప్రభుత్వానికి అందజేసే అవకాశం ఉందని మండల చౌక దుకాణ డీలర్ల సంఘం అధ్యక్షులు హేమ చంద్రారెడ్డి తెలిపారు. పలువురు చౌక దుకాణ డీలర్లు పాల్గొన్నారు. అలాగే సోమల మండలం నుండి పలువురు డీలర్లు శనివారం సాయంత్రం బయలుదేరి వెళ్లారు.

సోమల మండలం నుండి...

ప్రతి ఇంటికీ చేరువగా ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలు ఉచితంగా అందుతున్నాయని ఎంపీపీ రెడ్డెప్ప తెలిపారు. శనివారం మండలంలోని తీర్థం సచివాలయ పరిధిలో తహశీల్దార్ కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం వివరాలను ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు ఉచితంగా అందించే ఇలాంటి కార్యక్రమం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు తీసుకోవడంలో అర్హులు ఎవరూ మిగిలిపోరాదన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సులభంగా అందించాలనే ఆకాంక్షతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాలంటీర్ల పాత్ర ముఖ్యమని తెలిపారు. అనంతరం 30 మందికి ఇంటి పట్టాలు, 220 క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు, ఆధార్

బైరెడ్డిపల్లిలో...

పాలసముద్రం: లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న అధికారులు

అప్‌డేట్స్, ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ లింక్ 110 మందికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కష్ణమూర్తి, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య, గ్రామ రెవెన్యూ అధికారి గోపాలకష్ణ, స్థానిక సర్పంచ్ జ్యోతి శ్రీనివాసులు, ఎంపీటీసీ తనయుడు కేశవులు, మాజీ సర్పంచ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రం: తిరుమలరాజపురం గ్రామ సచివాలయ పరిధిలో శనివారం సర్పంచ్ జీవిత, ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ ఎస్ శ్యామల శివ ప్రకాష్ రాజు, బీసీ సభ్యుడు అన్బలగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, ఢిల్లీ ప్రసాద్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా సీపీఐ

ప్రజాశక్తి-నగరి: ఉద్యమాలతో ప్రజలకు అండగా నిలిచింది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాన్ని నగరి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంతో పాటు అట్టడుగు, బడుగు బలహీన వర్గాల వారు చిన్నపాటి ఫంక్షన్లు జరుపుకోవడానికి పార్టీ కార్యాలయం ఉపయోగపడే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నూతన కార్యాలయానికి వసుమతి దేవి పేరును నామకరణ చేశారు. ఆమె ఆశయాలకు తగ్గట్టు కొనసాగించాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు ఎర్రజెండా ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

కార్యక్రమంలో సీపీఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, తిరుపతి జిల్లా కార్యదర్శి పీ.మురళి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, ఎం శ్రీరాములు, నగరి, తిరుపతి, చిత్తూరు, పుత్తూరు నియోజకవర్గాల కార్యదర్శులు టి. కోదండయ్య, గోపీనాథ్, డి.మహేష్ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంగళం ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కషి చేశారని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుండంతో 2024 ఎన్నికల్లో మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని సప్తగిరి కాలనీ పంచాయతీ ఇన్‌ఛార్జి, ఉపసర్పంచ్ వసంతు అశోక్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సప్తగిరి కాలనీ పంచాయతీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గడపకు గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ సప్తగిరి కాలనీ పంచాయతీ అభివద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవసరమైన నిధులు విడుదల చేయించారని చెవిరెడ్డి లక్ష్మీ తెలిపారు. ఇక్కడి ప్రజలు వైసిపి ప్రభుత్వ పాలనపై సంతప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, వైస్ ఎంపిపి మాధవరెడ్డి, సర్పంచ్ కెఎస్.నాగభూషణమ్మ, మంగళం డివిజన్ వైసీపీ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, వార్డు మెంబర్లు దీపశ్రీ, మురగ, మహేశ్వర్ రెడ్డి, మొహమ్మద్ ఖాసిం, రణధీరపురం సర్పంచ్ పి.లీలావతి, పంచాయతీ వైసిపి ఇన్‌ఛార్జి పీఎం లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, మంగళం పంచాయతీ ఉపసర్పంచ్ బైరెడ్డి రమేష్, తిరుమలనగర్ గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జి గుండ్రాజు శివశంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి లక్ష్మికి స్వాగతం పలికిన సప్తగిరి కాలనీ నాయకులు

అధ్యాపకులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకులకు అటోనమీ అండ్ క్వాలిటీ మెజరు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ విజయబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఏ విధంగా నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు ప్రవేశపెట్టి యూనివర్సిటీతో అనుబంధంగా ప్రాజెక్టులను తయారు చేయించి, విద్యార్థులతో విజయవంతంగా కోర్సును ఎలా పూర్తి చేయాలో వివరించారు. విద్యా పరమైన, సాంకేతిక, కళాశాల అభివద్ధికి సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దేవస్థానం విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ నారాయణమ్మ, డాక్టర్ మహాదేవమ్మ, డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సత్యానారాయణ, అటానమీ కోఆర్డినేటర్స్ డాక్టర్ పి.భాస్కరుడు, డాక్టర్ ఉమారాణి, డి. పరమేశ్వర మరియు టీటీడి విద్యాశాఖ అడ్వైసర్ డాక్టర్ ఎల్ ఆర్. మోహన్ కుమార్ రెడ్డి, డాక్టర్ వై. మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో అధ్యాపకులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అధ్యాపకులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి. వెంకటరమణతో డిస్ట్రిబ్యూ టెడ్ డిఒస్ అటాక్స్ ' అనే అంశంపై ప్రయోగాత్మక తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జేఎన్టీయూఏ అనంతపురం వారి సహా య సహకారాలతో ఐదు రోజులపాటు అధ్యాపకులకు సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఐఐటి ప్రొఫెసర్ వెంకటరమణను ప్రిన్సిపల్ మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగఅధిపతి డాక్టర్ ఆర్. స్వాతి, ఐటి విభాగాధిపతి డాక్టర్ మురళీకష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐఐటి ప్రొఫెసర్ వెంకటరమణను మెమెంటోతో సత్కరిస్తున్న ప్రిన్సిపల్

అన్నదానం గొప్పది

అన్నదానం చేస్తున్న దాతలు

ప్రజాశక్తి-కార్వేటినగరం: అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని టీటీడీ ఆలయ అధికారి సురేష్ కుమార్ అన్నారు. శనివారం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలో గంగాధరనెల్లూరు మండలానికి చెందిన దాత దీపక్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని అలాంటి సేవలు అందించే వారికి స్వామివారి అభయం ఎప్పుడూ ఉంటుందన్నారు. టీటీడీ అనుసంధాన ఆలయాల్లో ఒకటైన వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణంలో ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి పేదలకు అన్నదానం చేపట్టి స్వామివారి కపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీటీడీ ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్‌గా వెంకటరమణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పులిచెర్ల మండలం నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చినట్టు కళాశాల ప్రిన్సిపల్ వెంకటనాద రెడ్డి తెలిపారు.

సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ

పైపులైను లీకేజీ సమస్య పరిష్కారం

పైపులైనుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్నెమ్మ గారి పల్లి పంచాయతీ టీఎం గొల్లపల్లి గ్రామంలో తాగునీటి పైపులైను లీకేజీ సమస్య తలెత్తడంతో తాగునీటి వృధాను అరికట్టేందుకు పంచాయతీ వారు సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం పైపులైను లీకేజీని అరికట్టి తాగునీటిని గ్రామానికి సరఫరా చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వనజమ్మ, పంచాయతీ కార్యదర్శి లలిత, సీనియర్ వైసీపీ నాయకులు రమణారెడ్డి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కొత్త కమిటీ

ప్రజాశక్తి-కుప్పం: నియోజకవర్గ స్థాయిలో కొత్తగా రెండు విభాగాలను ఏర్పాటు చేసినట్లు, బి.ఆర్ సురేష్ బాబును రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, నియోజకవర్గ పార్టీ విస్తరణ విభాగం కన్వీనర్‌గా నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపారు. శనివారం నియోజకవర్గం కార్యకర్తల సంక్షేమ విభాగ కన్వీనర్‌గా డి.ఎస్ త్రిలోక్‌ను, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా మనీ, పార్టీ విస్తరణ విభాగ సభ్యులుగా ప్రతాప్, కన్నన్, వెంకటరమణ, మంజునాథ్, భాస్కర్, రాజారాం, బాబు, చిన్న తంబి, రామచంద్ర లను సభ్యులుగా నియమించడం జరిగిందని పార్టీ వర్గాలు తెలియజేశారు.

షిహాబ్‌కు అభినందనలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కేరళ, మలప్పురంలోని చోటూర్ షిహాబ్ ను బంగారుపాళ్యానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు శనివారం కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా షిహాబ్ మాట్లాడుతూ తన పాదయాత్రలో మదీనా, సౌదీ అరేబియా తీర్థయాత్రకు తన 8,640 కిలోమీటర్ల సుదీర్ఘ ట్రెక్‌లో భారతదేశం, పాకిస్తాన్, ఇరాన్, ఇరాక్, కువైట్ మీదుగా నడిచానని, నా పాదయాత్రలో పలువురితో కలవడం జరిగిందని, ఇతర దేశాల అలవాట్ల వల్ల నడవడికలు ఎంతో ఆహ్లాదాన్ని ఇచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో సమీర్, టీవీఎస్ షోరూమ్ తనీష్, మొహమ్మద్ సలిహ, జాకిరియ, సమీజన్, ఆఫ్రీద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తపై దాడి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు మురళి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని నలగం పల్లి గ్రామంలోని టీడీపీ కార్యకర్త దినకరన్‌పై వైసీపీ నాయకులు విచక్షణా రహితంగా దాడి చేశారని పూతలపట్టు నియోజకవర్గం టిడిపి నాయకులు మురళి అన్నారు. శనివారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన దినకరన్‌ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. గాయపరిచిన వైసీపీ నాయకులపై కేసు నమోదు చేయడానికి పోలీసులు మీనా మేషాలు లెక్కిస్తున్నారని, అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని దీనిపై ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు కార్యకర్తలు అంతా ఏకతాటిపైకి రావాలని, టిడిపి కార్యకర్తలపై దాడులు చేయడం మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్తామన్నారు. సమావేశంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బుస జనార్ధన్ గౌడ్, బీసీ నాయకులు నాగరాజా, రాధాకష్ణ, చిన్నయ్య, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

నిందితునితో పోలీసులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: చిత్తూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గల మండలంలో స్థానిక సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కర్ణాటక మద్యం అమ్మకాలపై విస్తృతంగా దాడులు జరిపారు. దీంతో శనివారం బలిజపల్లి నుండి టేకుమందకు పోవు రోడ్డులో ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద టేకుమందకు చెందిన రుద్రయ్య కుమారుడు శ్రీనివాసులు హీరో హోండా మోటారు సైకిలులో అమ్మకానికి సిద్ధం చేసుకున్న 30 ఒరిజినల్ ఛాయస్ డీలక్స్ విస్కీ మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని, వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం శ్రీనివాసులును అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండుకు పంపినట్లు సీఐ తెలిపారు. దాడులలో ఎస్ఐ మోహన్ బాబు, హెడ్ కానిస్టేబుళ్లు కష్ణయ్య, సుబ్రమణ్యం గౌడు, కానిస్టేబుళ్లు కిరణ్, వెంకటేష్, మమత, కష్ణవేణి పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ పై దిగజారుడు వ్యాఖ్యలు తగదు

విలేకరుల సమావేశంలో పాల్గొన్న జనసైనికులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: వెంకటగిరిలో గత శుక్రవారం నేతన్న నేస్తం కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం తగదని డాక్టర్ యుగంధర్ పొన్న స్పందించారు. శనివారం మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు ప్రశ్నించినది ఏమిటి? వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం అంతా హైదరాబాద్ నానక్ రామ్ గూడలోని ఎఫ్ఓఏ అనే కంపెనీలో ఎందుకు ఉంది? ఆ కంపెనీ ఎవరిది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలవా? అని అడిగారని తెలిపారు. ఆ విషయాన్ని మరుగునపెట్టేందుకే సీఎం దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరీష్, అవినాష్, కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, కార్వేటినగరం మండల బూత్ కన్వీనర్ అన్నామలై, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నటుడు యోగిబాబుకు సన్మానం


యోగిబాబుకు సన్మానం చేస్తున్న ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి-నగరి: ప్రముఖ తమిళ హాస్య నటుడు యోగిబాబుకు నగరి ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు శనివారం చెన్నైలోని ఆయన నివాసంలో కలసి దుశ్శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. హీరో ప్రభాస్‌తో కలిసి నటించే తెలుగు చిత్రం ద్వారా తెలుగు సిని మారంగంలోకి అడుగిడుతున్నట్లు యోగిబాబు వారికి తెలియజేశారు.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 102/2017

Between:
Jagannadha Naidu. ...**Plaintiff**
And
Mohan Naidu & Others. ...**Defendants**

SUIT SUMMONS TO 14 AND 15th DEFENDATS

To
14. R.Hemanth
15. R.Ganesh
Both are grandson of M.Baskar Naidu, Sons of Rojaramani, R/at Door No.3-100, Peddakampalli, H/o. Gaddamvaripalli Post, Chowdepalli Mandal, Chittoor District.

Please take notice that the plaintiff herein has instituted a suit against you and the Hon'ble court hereby summoned you to appear before this Hon'ble court either in person or through the advocate with suitable instructions able to answer all material questions relating to the suit on 18-08-2023 at 10.30 am. Without fail, failing which the matter will be decided exparte.

S.KRISHNAMA NAIDU
Advocate
CHITTOOR.